తెలుగు తోట - 5

అయిదవ తరగతి

సాధన

పాఠ్యపుస్తక అభివృద్ధి, ప్రచురణ సమితి

కె. వెట్రిసెల్వి ఐ.ఎ.ఎస్
ప్రత్యేక అధికారిణి
పాఠశాల విద్య
ఆంధ్రప్రదేశ్

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ
ఆంధ్రప్రదేశ్

డి. మధుసూదన రావు
సంచాలకులు
ప్రభుత్వ పాఠ్య పుస్తక ముద్రణాలయం
ఆంధ్రప్రదేశ్

SCERT ANDHRA PRADESH

సంపాదక వర్గం

డా. డి. చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ప్రధానాచార్యులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల, హైదరాబాద్.

డా. రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
విశ్రాంత ఆచార్యులు, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం,

డా. పరిమి రామనరసింహం
విశ్రాంత తెలుగు ఆచార్యులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

డా. కడిమెళ్ళ వరప్రసాద్
విశ్రాంత తెలుగు పండితులు, నర్సాపురం, పశ్చిమగోదావరి.

శ్రీ ఆలూరు శిరోమణిశర్మ
విశ్రాంత తెలుగు పండితులు, నెల్లూరు

సలహాదారులు

డా॥ డి. మస్తానమ్మ MA., M.Phil., Ph.D.,
ప్రధానాచార్యులు, ఎ. పి. జె. అబ్దుల్ కలాం, ఐ. ఐ. ఐ. టి., ఒంగోలు, ప్రకాశం జిల్లా.

డా॥ పి. విజయనిర్మల M.Sc., M.Phil., Ph.D.,
అసోసియేట్ ప్రొఫెసర్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం.

డా॥ కె. పాండురంగ స్వామి MA., M.Phil., Ph.D.,
విశ్రాంత జిల్లా విద్యా శిక్షణాధికారి, చిత్తూరు జిల్లా.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణ, అమరావతి

© Government of Andhra Pradesh, Amaravati

First Published 2020

All rights reserved

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copy right holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

SCERT ANDHRA PRADESH

This book has been printed on 70 G.S.M. SS Maplitho

Title Page 200 G.S.M. White Art Card

సమగ్ర శిక్షా, పాఠశాల విద్యాశాఖ,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

ముందుమాట

పిల్లలందరికీ జన్మతః భాషను నేర్చుకునే సామర్థ్యం ఉన్నదని భాషాశాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా నిరూపించారు. తమ పరిసరాలలో అర్థవంతమైన, సందర్భోచిత సన్నివేశాలలో పాల్గొనడం ద్వారా తమకున్న సామర్థ్యాన్ని వినియోగించుకుని, పిల్లలందరూ భాషను అత్యంత సహజంగా, సులువుగా అలవరచుకుంటున్నారు. ఏ భాషకైనా సంక్లిష్టమైన నియమాలు, కట్టుబాట్లు ఉంటాయి. పాఠశాలకు రాకముందే తమ పరిసరాల్లోని భాషను ఎంతో సులువుగా గ్రహించి సందర్భోచితంగా వినియోగిస్తున్నారు.

పిల్లలు భాషను అర్థవంతంగా, సందర్భోచితంగా, నేర్చుకోవడానికి జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2005 (NCF -2005) నిర్బంధ ఉచిత విద్యాహక్కు చట్టం - 2009, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం -2011, జాతీయ నూతన విద్యావిధానం -2019 మౌలిక సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. భాష, భాషాబోధన ఆధారపత్రంలో సూచించిన విధంగా భాషా స్వభావం, పిల్లల సామర్థ్యాలు, భాషా విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని, సులభంగా, సందర్భోచితంగా నేర్చుకోవడం కోసం గేయాలు, పాటలు, కథలు, గేయ కథలు, సంభాషణల రూపంలో పాఠాలను పొందుపరచడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్యంలోని ప్రముఖ కవుల, రచయితల, వివిధ ప్రజా సమూహాల జీవితాలను ప్రభావితం చేసిన రచనలను పాఠాలుగా ఎంపిక చేయడం జరిగింది. మొదటి రెండు పాఠాలు సంసిద్ధతా పాఠాలుగా ఉంటాయి. మిగిలిన పాఠాలు, వివిధ ఇతి వృత్తాలు, ప్రక్రియలతో పిల్లలలో భాషాభిమానం, భాషోపయోగం, భాషా వినియోగంతో పాటుగా వ్యక్తీకరణ సామర్థ్యాన్ని పెంచడానికి వీలుగా రూపకల్పన చేయడం జరిగింది.

ప్రతి పాఠం చివరన భాషా సామర్థ్యాల సాధనకు ఉపకరించే అభ్యాసాలు పొందుపరచడం జరిగింది. పిల్లలు వ్యక్తిగతంగా, జట్లలో పూర్తిచేయడానికి వీలుగా ఇవి రూపొందించడం జరిగింది. గడిచిన దశాబ్దంగా ఉపాధ్యాయుల నుండి విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అందుకున్న విజ్ఞప్తుల మేరకు ఈ విద్యా సంవత్సరం నుండి సాధనను విద్యార్థులకు అందించడం విశేషం. ఈ సాధన పాఠ్యాంశ అభ్యాసాలకు అనుగుణంగా రూపకల్పన చేయడమైనది. బహుళ తరగతి, బహుళ స్థాయి బోధనలో భాగంగా ప్రతి విద్యార్థి చదవడానికి, రాసుకోవడానికి వీలుగా ఈ సాధన ఉపకరిస్తుంది.

విద్యలో వినూత్న మార్పులు తీసుకురావడానికి, నూతన పాఠ్యపుస్తకాలతోపాటు సాధనలను రూపొందించడానికి స్వయంగా పూనుకుని మార్గదర్శనం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు. పాఠ్యపుస్తక రూపకల్పనతోపాటు సాధనకు ప్రత్యక్షంగా సూచనలు చేసి, సమీక్షలు నిర్వహించి దిశానిర్దేశం చేసిన పాఠశాల విద్యాశాఖామాత్యులు గౌరవనీయులైన డా॥ ఆదిమూలపు సురేష్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సాధన రూపకల్పనలో దిశా నిర్దేశం చేసిన పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి శ్రీ బుడితి రాజశేఖర్, ఐఎఎస్ గారికి, సలహాలు, సూచనలు ఇచ్చిన పాఠశాల విద్య కమీషనరు శ్రీ వాడ్రేవు చినవీరభద్రుడు, ఐఎఎస్ గారికి, ఆంగ్లమాధ్యమ పాఠ్యపుస్తకాల ప్రత్యేక అధికారిణి కె.వెట్రిసెల్వి, ఐఎఎస్ గారికి, అకడమిక్ అడ్వైజరి బోర్డు సభ్యులకు, సంపాదక బృందానికి, సలహాదారులకు, విషయ నిపుణులకు, పాఠ్యపుస్తక రూపకల్పనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, లే అవుట్ డిజైనింగ్ చేసిన వారికి, చిత్రకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

ఈ సాధన పిల్లల భవిష్యత్తుకు అవసరమైన భాషా పాటవాన్ని, సామర్థ్యాన్ని, స్వీయఅభ్యసనాన్ని పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆశిస్తున్నాం. ఈ సాధన పుస్తకంపై సూచనలను, సలహాలను ఆహ్వానిస్తున్నాం.

డా. బి. ప్రతాప్‌రెడ్డి
సంచాలకులు
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

SCERT ANDHRA PRADESH

సాధన రూపకల్పనలో పాల్గొన్నవారు

నక్కా దేవిడ్ రాజు
ఉపాధ్యాయుడు
మం.ప.ప్రా. పాఠశాల నెం.1, గోపాలపురం,
రావులపాలెం మండలం, తూర్పు గోదావరి

వంగీపురం స్వర్ణలత
ఉపాధ్యాయిని
ఎస్.పి.పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల, తాళ్ళపూడి, పశ్చిమగోదావరి

సలవాది చెంగయ్య
ఉపాధ్యాయుడు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడ,
నెల్లూరు

మూల తాతయ్య
ఉపాధ్యాయుడు
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల,
కిల్లోయి కాలనీ, మందస మం॥,
శ్రీకాకుళం

బొక్కా వెంకట సూర్య సుబ్రహ్మణ్యం
ఉపాధ్యాయుడు
మం.ప.ప్రా. పాఠశాల (మెయిన్), మెర్లపాలెం,
ఆత్రేయపురం మండలం, తూర్పుగోదావరి

డా. కొమాండూరి కృష్ణ
ఉపాధ్యాయిని
ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్,
కొత్తపేట, విజయవాడ, కృష్ణా

డా. వంకాయలపాటి రామకృష్ణ
ఉపాధ్యాయుడు
కె.వి.వి.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అనంతవరం, యద్దనపూడి మం. ప్రకాశం

ఆళ్ళ వరహా గణేశ్
ఉపాధ్యాయుడు
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
కొండకొప్పాక, అనకాపల్లి మండలం,
విశాఖపట్నం

విషయనిపుణులు, సమన్వయకర్తలు

డా. టి.వి.ఎస్. రమేష్
పాఠ్యపుస్తకాల సమన్వయకర్త
విద్యాప్రణాళిక పాఠ్యపుస్తక విభాగము,
రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్

శ్రీనివాసుల రఘురామ్
తెలుగు పాఠ్యపుస్తక సమన్వయకర్త
మం.ప. ఆ. ప్రా. పాఠశాల, పేరేచెర్ల,
మేడికొండూరు, గుంటూరు

సాంకేతిక సహాయకులు, విషయ నిపుణులు

డా. వేంపల్లి గంగాధర్
జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, ముద్దనూరు,
వై.ఎస్.ఆర్. కడప

వంగీపురం స్వర్ణలత
ఎస్.పి.పి.ఆర్.ఆర్. జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల, తాళ్ళపూడి,
పశ్చిమగోదావరి

మూల తాతయ్య
ఉపాధ్యాయుడు
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉన్నత పాఠశాల,
కిల్లోయి కాలనీ, మందస మం॥,
శ్రీకాకుళం

చిత్రకారులు

ఉత్తమ్

లే అవుట్ డిజైనింగ్

స్టార్ మీడియా సర్వీసెస్, హైదరాబాద్

SCERT ANDHRAPRADESH

విషయసూచిక

క్ర.సం.	పాఠం	ఇతివృత్తం	ప్రక్రియ	మాసం	పుట
1.	ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)	దేశభక్తి	గేయం	జూన్	1- 12
2.	సాయం (సంసిద్ధతా పాఠం)	పరోపకారం (భూతదయ)	కథనం	జులై	13-26
3.	కొండవాగు	ప్రకృతి వర్ణన	లేఖ	ఆగష్టు	27-38
4.	జయగీతం	మహనీయుల చరిత్ర	పాట	సెప్టెంబరు	39-52
5.	తోలుబొమ్మలాట-ఒక జానపదకళ	కళలు	వ్యాసం	అక్టోబరు	53-64
6.	పెన్నేటి పాట	పర్యావరణం	పాట	నవంబర్	65-78
7.	పద్యరత్నాలు	నైతిక విలువలు	పద్యాలు	డిసెంబర్	79-90
8.	ఇటిజ్ పండుగ	సంస్కృతీ సంప్రదాయాలు	సంభాషణ	జనవరి	91-104
9.	తరిగొండ వేంగమాంబ	స్త్రీ శక్తి	వ్యాసం	ఫిబ్రవరి	105-116
10	మంచి బహుమతి	పఠనాభిలాష	సంభాషణ	మార్చి	117-130

SCERT ANDHRA PRADESH

సాధనను నిర్వహించే విధానం

ఉపాధ్యాయులకు సూచనలు :

* సాధనను తరగతిలోనే చేయించాలి. తరగతి గదిలోనే ఉంచాలి.
* సాధనలోని కృత్యాలు ఏరోజు, ఏది, ఎలా చెయ్యాలో విద్యార్థులకు వివరించాలి.
* విద్యార్థుల స్థాయిని అనుసరించి వ్యక్తిగత, జట్టు కృత్యాలను కేటాయించాలి.
* విద్యార్థుల స్థాయిని అనుసరించి రూపొందించిన కృత్యాలను అవసరమైన చోట ఉపాధ్యాయుని సహాయంతో పూర్తి చేయవలసి ఉంటుంది.
* మొదటి 45 ని|| కాలంలో పాఠాన్ని బోధించాలి. రెండవ 45 ని||లలో చెప్పిన పాఠానికి రూపొందించిన కృత్యాలను చేయించాలి.
* పాఠ్యాంశ బోధన తరువాత మాత్రమే సాధన పత్రాలను పూర్తి చేయించాలి.
* సామర్థ్యాల ఆధారంగా రూపకల్పన చేసిన సాధన పత్రాలను, ప్రణాళికను అనుసరించి కేటాయించవలసి ఉంటుంది.
* సాధన పత్రాలను తరగతి గదిలోనే చేయించాలి. ఇంటిపనిగా ఇవ్వకూడదు.
* పునశ్చరణ పీరియడ్లలో పిల్లలు రాసిన వర్క్‌షీట్లను సమీక్షించవలసి ఉంటుంది. పూర్తి చేయని పిల్లలను ఒక జట్టుగా చేసి తగిన సూచనలు ఇచ్చి పూర్తి చేయించవలసి ఉంటుంది.
* ప్రతీ పుటలో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా సంతకం చేయాలి.
* పిల్లల డైరీలో పాఠశాలలో పూర్తి చేసిన సాధన పత్రాల వివరాలు నమోదు చేయాలి.
* పిల్లల ప్రగతిని అంచనా వేయడానికి 'సాధన'ను ఒక సాధనంగా వినియోగించుకోవాలి.
* పై అధికారులు వచ్చినపుడు, తల్లిదండ్రుల సమావేశాలలో, పిల్లల ప్రగతిని ప్రదర్శించే అవకాశం ఉన్న ప్రతీసారి ఈ సాధనలను ప్రదర్శించాలి.
* బహుళ తరగతి బోధనలో ఒక తరగతిలో ప్రత్యక్ష బోధన – మరొక తగతిలో సాధన పత్రాలు పూర్తి చేయడం జరగాలి.
* గైర్హాజరైన విద్యార్థులచే, సాధన పత్రాలను మరుసటి రోజు పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

విద్యార్థులకు సూచనలు :

* ఉపాధ్యాయుడు సూచించిన పత్రాలను ఏ రోజు పూర్తి చేస్తున్నారో ఆ రోజు తేది వేయాలి. సాధన పత్రం పూర్తి చేసాక ఉపాధ్యాయుని సంతకం తీసుకోవాలి.
* 2వ 45 నిమిషాలలో మాత్రమే చేయాలి.
* సాధన పత్రాలను చించకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.
* సాధన పత్రాలను వ్యక్తిగతంగా, సొంతంగా రాయాలి. అవసరమైన చోట తోటి విద్యార్థుల, ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలి.
* పాఠశాలకు గైర్హాజరైతే మరుసటి రోజు ఉపాధ్యాయులను అడిగి పూర్తి చెయ్యాలి.
* సాధన పుస్తకాన్ని ఇంటికి తీసుకెళ్లరాదు.
* ఉపాధ్యాయులకు అర్థమయ్యేలా అక్షరాలను గీతలలో, గుండ్రంగా స్పష్టంగా రాయాలి.
* ఎవరి సాధన పత్రాలను వారే అవగాహనతో సొంతంగా పూర్తి చేయాలి. పక్కవాళ్ళను చూసి కాపీ చేయరాదు.
* రోజువారి అభ్యసనలో భాగంగా వీటిని ఉపయోగించాలి.
* అర్థంకాని కృత్యాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకోవాలి.
* సామర్థ్యాలు వారీగా సాధన పత్రాలు పూర్తి చేసిన తరువాత ఆ సామర్థ్య నైపుణ్యం కొరకు కృత్యాలను మరి ఒకసారి పరిశీలించాలి.

SCERT ANDHRA PRADESH

సాధనపత్రం 1 | # 1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం) | తేది

చదవడం - వ్యక్తపరచడం

అ) గేయ పాదాలను ధారాళంగా చదవండి. ద్విత్వాక్షరాల పదాలకు '◯' చుట్టండి.

ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీ తల్లి భూమి భారతిని!
నిలుపరా నీ జాతి నిండు గౌరవము.

ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.

ఎ	ఏ	న	ర
ఎర	ఏతం	నలక	రకం

ఇ) గేయంలోని నాలుగక్షరాల పదాలు రాయండి.

ఈ) నిఘంటువు ఆధారంగా కింది పదాలకు అర్థాలు రాయండి.

పీఠం = ... గౌరవం = ...

ఉ) పాఠం ఆధారంగా కింది ప్రశ్నకు జవాబు రాయండి.

1. ఏ దేశమేగినా ఏమి చేయాలి?

జ: ....

ఊ) గీతల్లో అందంగా రాయండి.

మన దేశం భారతదేశం - భారతదేశం చాలా ఉన్నతమైనది.

ఉపాధ్యాయుని సంతకం

SCERT ANDHRA PRADESH

సాధనపత్రం 2

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) **గేయ పాదాలను ధారాళంగా చదవండి. రెండక్షరాల పదాలకు '◯' చుట్టండి.**

ఏ పూర్వపుణ్యమో ఏ యోగ బలమో
జనియించినాడవీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె ఈ తల్లి కనక గర్భమున



ఆ) **కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.**

గ	బ	ల	త	క
గలగల	బలం	లత	తల	కల

ఇ) **నిఘంటువు ఆధారంగా కింది పదాలకు అర్థాలు రాయండి.**

కనకం = ... స్వర్గఖండం = ... జనియించు = ...

ఈ) **గేయం ఆధారంగా కింది ప్రశ్నకు జవాబు రాయండి.**

1. గేయంలో స్వర్గ ఖండమని ఏదేశం గురించి చెబుతున్నారు?

జ: ....

ఉ) **గీతల్లో అందంగా రాయండి.**

ఎంతో సుందరమైనది భారతదేశం.

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయుని సంతకం

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) గేయ పాదాలను ధారాళంగా చదవండి. ఐదక్షరాల పదాల కింద గీత గీయండి.

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మన వంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక!

అందాక గల ఈ యనంత భూతలిని
మన భూమి వంటి చల్లని భూమి లేదు
పాడరా నీ తెన్గు బాలగీతములు
పాడరా నీ వీర భావ భారతము!

ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.

అ	ఆ	ఇ	ఈ	ఓ	వ
అమల	ఆమడ	ఇల	ఈక	ఓడ	వల

SCERT ANDHRA PRADESH

ఇ) గేయం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. గేయంలో ఏమి పాడమని చెప్పారు?

జ: ....

2. గేయంలో ఎటువంటివి లేవని కవి చెబుతున్నాడు?

జ: ....

ఈ) నిఘంటువు ఆధారంగా కింది పదాలకు అర్థాలు రాయండి.

పౌరులు = ... బాలగీతములు = ... భూతలి = ...

ఉ) గీతల్లో అందంగా రాయండి.

ప్రతీ పౌరుడు దేశభక్తి కలిగి ఉండాలి.

ఉపాధ్యాయుని సంతకం

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) **వాక్యాలను జతచేయండి. రాయండి. చదవండి.**

జనియించినాడ వీ	చల్లని భూమి లేదు	....
ఏ పీఠమెక్కినా	పౌరులింకెందు	....
సూర్యుని వెలుతురుల్	ఎవ్వరేమనిన	....
మన భూమి వంటి	స్వర్గ ఖండమున	....
లేరురా మన వంటి	సోకునందాక	....

ఆ) **గేయం ఆధారంగా కింది గేయ పంక్తులను సరిచేసి రాయండి.**

1. నిలుపరా నీ జాతి నిండు గౌరవము ....
   ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన ....
   పొగడరా నీ తల్లి భూమి భారతిని! ....
   ఏదేశమేగినా ఎందుకాలిడినా ....
2. పాడరా నీ తెన్గు బాల గీతములు ....
   మన భూమి వంటి చల్లని భూమి లేదు ....
   అందాక గల ఈ యనంత భూతలిని ....
   పాడరా నీ వీర భావభారతము ....

SCERT ANDHRA PRADESH

ఇ) **కింది వాక్యాలను చదవండి. ఖాళీలను పూరించండి.**

రైతు మట్టిని దున్నుతాడు. పంటలు పండిస్తాడు.

శ్రమశక్తితో యంత్రాలను నడిపించేవాడు శ్రామికుడు.

శత్రువులు రాకుండా సరిహద్దులను కాపాడేవాడు సైనికుడు.



1. .... పంటలను పండిస్తాడు.
2. శ్రమ శక్తితో యంత్రాలు నడిపేవాడు ....
3. సరిహద్దులను కాపాడేవాడు ....

ఉపాధ్యాయుని సంతకం

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) పేరా చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న వీరులే మన సైనికులు. దేశంలోని శాంతిభద్రతలను కాపాడడం, శత్రు సైనికులు మన భూభాగంలో చొరబడకుండా చేయడం 'సైనికదళం' పని. ఎల్లప్పుడూ సముద్ర జలాల్లో కాపలా కాస్తూ దేశ రక్షణలో ముందుండేది నావికాదళం. వాయుమార్గం నుండి వచ్చే శత్రు దాడులను యుద్ధవిమానాలు, క్షిపణుల ద్వారా ఢీకొట్టేది వైమానిక దళం. ఈ మూడింటిని కలిపి త్రివిధ దళాలు అంటారు.

1. త్రివిధ దళాలని వేటిని అంటారు?

   జ. ....

2. వాయుమార్గపు దాడులను ఎవరు ఎదుర్కొంటారు?

   జ. ....

3. సైనికదళం చేసే పని ఏమిటి?

   జ. ....

4. వాయుమార్గం నుండి వచ్చే దాడులను వేటి సహాయంతో ఎదుర్కొంటారు?

   జ. ....

5. నావికాదళం ఏం చేస్తుంది?

   జ. ....

SCERT ANDHRA PRADESH

ఆ) పేరాను చదవండి. ప్రశ్నలు తయారు చేయండి.

విద్యార్థి దశ నుండే దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలి. దీని కోసం కేంద్రప్రభుత్వం సైనిక పాఠశాలలను ప్రారంభించింది. మన రాష్ట్రంలో విజయనగరం జిల్లా కోరుకొండ మరియు చిత్తూరు జిల్లా కలికిరిలో సైనిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో ప్రవేశాల నిమిత్తం ప్రతి సంవత్సరం ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. 6వ తరగతి, 9వ తరగతులలో చేరడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సైనిక పాఠశాలలో ప్రవేశాన్ని కల్పిస్తారు.

1, ...

2. ....

3. ....

ఉపాధ్యాయుని సంతకం ______________

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది



పదజాలం

అ) "అరుణ మంచి బాలిక."... ఇది ఒక వాక్యం.

"అరుణ" – ఇది ఒక పదం.

ఇందులో అ రు ణ అక్షరాలు ఉన్నాయి.

"వాక్యం" అన్నది కొన్ని పదాలతో ఏర్పడుతుంది. పదాలు కొన్ని అక్షరాలతో ఏర్పడతాయి. అక్షరం అంటే పలికే ధ్వనికి ఏర్పరుచుకున్న గుర్తు. ఆ అక్షరాలన్నిటిని ఒకటిగా చేర్చి "వర్ణమాల" అంటున్నాం. వర్ణమాలలో 'అ' నుంచి 'ఔ' వరకు గల అక్షరాలను "అచ్చులు" అంటారు.

అచ్చులు

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ

ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

హల్లులు

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ య ర ల

వ శ ష స హ ళ ఱ

"క" నుండి "ఱ" వరకు గల అక్షరాలను "హల్లులు" అంటారు.

SCERT ANDHRA PRADESH

(ఆ) కింది వాటిని గమనించండి.

"క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ" వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇలా తేలికగా పలికే అక్షరాలను 'అల్పప్రాణాక్షరాలు' అంటారు.

"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ" వంటి అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇలా పలికే వాటిని 'మహాప్రాణాక్షరాలు' అంటారు.

కలం	–	శంఖం	జలం	–	ఝషం	తబల	–	కథ
గంట	–	ఘటం	కటకం	–	కంఠం	దయ	–	ధర
చలం	–	పింఛం	డమరు	–	ఢంకా	పలక	–	ఫలం

ఉపాధ్యాయుని సంతకం ________

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది అచ్చులను చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

ఆ	ఊ	ఐ	ఒ	ఔ	ఇ

ఆ) కింది హల్లులను చదవండి. వర్ణమాలలో గుర్తించండి.

స	వ	న	జ	గ	డ

ఇ) కింది మహాప్రాణాక్షరాలను వర్ణమాలలో గుర్తించండి.

ఫ	ఖ	థ	ఘ	ధ	ఛ

వర్ణమాల

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ
ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః
క ఖ గ ఘ ఙ
చ చ఼ ఛ జ జ఼ ఝ ఞ
ట ఠ డ ఢ ణ
త థ ద ధ న
ప ఫ బ భ మ య ర ల
వ శ ష స హ ళ ఱ

ఈ) పదాలను చదవండి. అచ్చు అక్షరాల పదాలు మరికొన్ని రాయండి.

SCERT ANDHRA PRADESH

ఉమ	గడప	అలసట
కల	జలగ	ఇవతల
అర	మమత	తలగడ
దబదబ	బరబర	చకచక
....	....	....
....	....	....
....	....	....

ఉ) వేరుగా ఉన్న పదాలను గుర్తించండి.

1.	అరక	అరక	అటక	అరక	....
2.	పడగ	పడగ	పడవ	పడగ	....
3.	ఆమడ	ఆమడ	ఆపద	ఆమడ	....
4.	ఈత	ఈగ	ఈగ	ఈగ	....
5.	జనం	జనం	జనం	జగం	....

ఉపాధ్యాయుని సంతకం

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది ____________

అ) కింది పదాలను చదవండి. మహాప్రాణాక్షరాలకు '◯' చుట్టండి.

ఉమ	గడప	అలసట
ఖరం	ఘనం	ఝషం
కంఠం	ఢమరు	కథ
ధనం	ఫలం	భరణం
భరతం	ఖండం	కమఠం
భయం	సభ	రథం
ఘటన	మఠం	భంగం

ఆ) అక్షరాలు కలిపి పదం చదవండి. రాయండి.

అ — ర, మల, లక, సంతం
____
____
____
____

ఈ — ల, క, త, గ
____
____
____
____

ఉ — దత, లవ, మ, దయం
____
____
____
____

త — ల, డవ, పన, రం
____
____
____
____

జ — లం, గడం, లగ, లజ
____
____
____
____

క — డప, మల, ల, డవ
____
____
____
____

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయుని సంతకం ____________

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది పదాలలోని అక్షరాల తేడాను గమనిస్తూ చదవండి.

అల	-	ఆట
ఇల	-	ఈట
ఉడత	-	ఊయల
ఎర	-	ఏతం
ఒక	-	ఓడ
కరం	-	ఖరం
గతం	-	ఘనం
కంప	-	కఫం
మంట	-	మఠం
గంట	-	ఘటం

చరం	-	ఛందం
జడ	-	ఝుంఝు
టంకం	-	ఠంగున
డంబం	-	ఢంకం
తల	-	పథం
దయ	-	ధనం
పలక	-	ఫలకం
కల	-	కళ
దయ	-	ధనం
అంబలి	-	అభయం

SCERT ANDHRA PRADESH

ఆ) క్రింది వాక్యాలలో ఇచ్చిన పదాలను గుర్తించండి. '○' చుట్టండి.

(జడ - వల - దండ - అరక - ఈత)

1. పాపకు పూలజడ వేశారు.
2. అరకతో దుక్కి దున్నుతారు.
3. జాలరి వలను వేశాడు.
4. జానీ ఈత కొట్టాడు.
5. దేవుని మెడలో దండ వేశాను.

ఇ) కింది అక్షరాలు చదవండి. వాటితో పదాలను రాయండి.

ఈ	అ	ం	చ	ఇ	ఉ	ఐ	ఒ	ఔ	త	న	వ	శ	స	హ	బ	ట	ర	ల	గ	ఎ

ఉదా ॥ ఈగ

....

....

....

ఉపాధ్యాయుని సంతకం

సాధనపత్రం 10

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది అక్షరాలలోని మహాప్రాణాక్షరాలతో పదాలను రాయండి.

ఢ	భ	ఠ	ఝ	ల	ఖ	ధ	ష	వ	క	ఛ	వ	న	ర	మ	ం

ఉదా ॥ ఢంక

....

....

....

ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.

అ ర క న ల త

ఉదా : అలమర

....

....

....

ఇ) అంత్యాక్షరి పదాలు రాయండి.

కడప పడవ వ........... ....

....

....

ఈ) ఇచ్చిన అక్షరాల ఆధారంగా అనుకరణ పదాలు రాయండి.

క	గ	చ	జ	ట
కలకల	గబగబ	చకచక	జలజల	టకటక

ఉపాధ్యాయుని సంతకం

SCERT ANDHRA PRADESH

సాధనపత్రం 11

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

స్వీయరచన

అ) పాఠం ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. మనం ఎటువంటి దేశంలో జన్మించామని కవి చెప్పాడు.

జ. ....

2. ఏ దేశం వెళ్ళినా మనం ఏం చేయాలి?

జ. ....

3. 'ఏ మంచి పూవులన్ ప్రేమించినావో' అని గేయంలో ఉంది కదా! మీకు తెలిసిన పువ్వుల పేర్లు రాయండి.

జ. ....

....

4. 'ఓడల జెండాలు ఆడు నందాక' అని ఉంది కదా! మన జాతీయ జెండాలోని రంగులు, ధర్మచక్రం ప్రత్యేకతల గురించి రాయండి.

జ. కాషాయం : ....

తెలుపు : ....

ఆకుపచ్చ : ....

ధర్మచక్రం : ....

5. గేయ భావాన్ని సొంతమాటల్లో రాయండి.

జ. ....

....

....

....

ఉపాధ్యాయుని సంతకం

SCERT ANDHRA PRADESH

1. ఏ దేశమేగినా (సంసిద్ధతా పాఠం)

తేది

సృజనాత్మకత

అ) గేయం పొడిగించండి.

మామిడి పండు మాకిష్టం
మామిడి మొక్కను నాటేస్తాం

జామపండు ....

....

....

....

....

....

....

....

SCERT ANDHRA PRADESH

నేను నేర్చుకున్నవి

1. ఈ పాఠంలో నేను నేర్చుకున్న విషయం ....
2. నేను బాగా చేసిన అభ్యాసం ....
3. నేను నేర్చుకున్న వ్యాకరణాంశాలు ....
4. ఈ మాసం పద్యం బాగా పాడగలను — అవును / కాదు
5. ఈ మాసం కథ చెప్పగలను — అవును / కాదు

ఉపాధ్యాయుని సంతకం ____________

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

చదవడం - వ్యక్తపరచడం



అ) కింది పేరాను ధారాళంగా చదవండి. మూడక్షరాల పదాల కింద గీత గీయండి.

రవికి పక్షులంటే చాలా ఇష్టం. వాటి మధురమైన కిలకిలారావాలు వినడం మరీ ఇష్టం. రవి నిద్రలేవగానే కిటికీ దగ్గరకు వచ్చి నిలబడతాడు. అక్కడ ఉన్న పక్షులను చూస్తూ, వాటి ధ్వనులు వింటూ తన దినచర్యను మొదలెడతాడు. ఈ అందమైన చిన్నచిన్న పక్షులు ఎక్కడనుండి వస్తాయో? ఎక్కడికి వెళతాయో? అని ఆలోచిస్తుంటాడు. ఒకరోజు ఉదయం ఒక పెద్ద పక్షుల గుంపు వచ్చింది. రోజులాగే అవి విద్యుత్ తీగలమీద కూర్చున్నాయి. కిచకిచ మంటున్నాయి. రెక్కలు కొట్టుకుంటూ ఒళ్ళు జలదరించుకుంటున్నాయి. చీటికి మాటికి ఎగురుతూ మళ్ళీ వచ్చి అదే తీగపై వాలుతున్నాయి. ఇదంతా రవి ఆసక్తిగా చూస్తున్నాడు. కొద్దిసేపటికే ఒకటొకటి పక్షులన్ని ఎగిరిపోసాగాయి. కానీ ఒక పిచ్చుక అక్కడే ఉండిపోయింది. అది ఎగరడానికి ప్రయత్నిస్తోంది. కానీ ఎగరలేకపోతోంది. రవి ఆ పిచ్చుకని చూశాడు.

ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.

తీ	వి	కా	పో	లో
తీరం	విరామం	కాకి	పోరు	లోపల
______	______	______	______	______

SCERT ANDHRA PRADESH

ఇ) నిఘంటువు ఆధారంగా కింది పదాలకు అర్థాలు రాయండి.

ఆందోళన = ... దినచర్య = ...

ఈ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రవి దినచర్య ఎలా మొదలవుతుంది?

   జ. ....

2. రవి ఒకరోజు ఏమి చూశాడు?

   జ. ....

ఉ) గీతల్లో అందంగా రాయండి.

పక్షులు చీటికీ మాటికీ ఎగురుతూ మళ్ళీ వచ్చి అదే తీగపై వాలుతున్నాయి.

____

ఉపాధ్యాయుని సంతకం ______________

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది పేరాను చదవండి. నాలుగక్షరాల పదాల కింద గీత గీయండి.

మరుసటి రోజు ఉదయం లేవగానే పక్షి గుర్తుకొచ్చింది. గబగబా బయటకెళ్ళి తీగవైపు చూశాడు. అక్కడి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాడు. ఆ పిచ్చుక అలాగే ఉంది. కాని పిచ్చుక చుట్టూ ఇతర పక్షులు చేరాయి. తీగకు ఇరుక్కున్న పిచ్చుక నోరు తెరచి ఉంది. పక్షులన్నీ దాని నోటికి ఆహారం అందిస్తున్నాయి. రవి ఇంట్లోకి పరుగెత్తికెళ్ళి వాళ్ళ అమ్మ చెయ్యి పట్టుకుని బయటికి లాక్కువచ్చాడు. చూడమ్మా! ఆ పక్షులన్నీ దానికి తిండిపెడుతున్నాయి. అమ్మ కూడా ఆశ్చర్యంగా చూసింది. రవికి ఇదంతా ఆశ్చర్యంగా, వింతగా అనిపించింది. నిజమే ఆ పక్షులన్నీ ఈ కష్టంలో ఉన్న పిచ్చుకకు సహాయం చేస్తున్నాయి. కానీ మనిషి మాత్రం పట్టించుకోవడం లేదు. అందరూ చూసి కూడా చూడనట్టు ఉంటున్నారు అనుకున్నాడు. ఇంతలో అక్కడికి వాళ్ళ నాన్న వచ్చాడు. రవి ఆశగా "నాన్నా! నాన్నా! ఆ పిచ్చుక చూడు పాపం తీగలో ఇరుక్కుపోయింది. దాన్ని ఎలాగైనా కాపాడుదాం నాన్నా!" అన్నాడు. "ఆ తీగలు చాలా పైకి ఉన్నాయిరా! దానిపైకి ఎక్కడం చాలా కష్టం. అందులోను కరెంటు తీగలు." "మరి దాన్ని ఎవరు కాపాడుతారు నాన్నా?" అడిగాడు రవి.

ఆ) కింది అక్షరాలతో మొదలయ్యే పదాలను రాయండి.

నా	గె	చే	పై
నామం	గెల	చేను	పైసలు



ఇ) నిఘంటువు ఆధారంగా అర్థాలు రాయండి.

ఆశ్చర్యం = ... వింత = ...

ఈ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రవికి ఆశ్చర్యం కలిగించిన దృశ్యం ఏమిటి?

   జ. ....

2. రవి వాళ్ళ నాన్నతో ఏమన్నాడు?

   జ. ....

ఉ) గీతల్లో అందంగా రాయండి.

పక్షులన్నీ కష్టంలో వున్న పిచ్చుకకు సహాయం చేస్తున్నాయి.

ఉపాధ్యాయుని సంతకం

SCERT ANDHRA PRADESH

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది పేరాను ధారాళంగా చదవండి. నాలుగక్షరాల పదాల కింద గీత గీయండి.

రవి బడికి బయలుదేరాడు. దారిలో నడుస్తున్న ఆ పిచ్చుక గుర్తుకు వస్తోంది. విద్యుత్ ఆఫీసులో ఎవరెళ్ళి చెబుతారు? ఆ పక్షిని ఎవరు కాపాడుతారు? ఎవరి గురించీ ఎదురుచూడకూడదు. నేనే దాన్ని కాపాడుతా? అనుకుంటూ రవి నేరుగా విద్యుత్ ఆఫీసుకు వెళ్ళాడు. విద్యుత్ ఆఫీసు లోపలికి గబగబా వెళ్ళాడు. అక్కడ కుర్చీలో కూర్చున్న అతనితో "సర్! సర్! మీరు కొద్దిసేపు కరెంటు ఆపుచేస్తే ఆ పిచ్చుక బతుకుతుందండీ" అన్నాడు. కుర్చీలో కూర్చున్న వ్యక్తి రవి మాటలు విని నవ్వి "నువ్వెవరు? ఎక్కడ ఉంటావు? విద్యుత్ ఆపడమేంటి? పిచ్చుకని కాపాడడమేంటి?" అంటూ ప్రశ్నలు కురిపించాడు. రవి తన ఇంటిముందు పిచ్చుక ఇరుక్కుపోయిన సంగతంతా పూస గుచ్చినట్లు చెప్పాడు రవి.

ఆ) కింది ద్విత్వాక్షరాలతో పదాలు రాయండి.

ల్లు	వ్వు	న్న	క్క	ప్పు
ఇల్లు	పువ్వు	అన్న	అక్క	పప్పు

ఇ) నిఘంటువు ఆధారంగా అర్థాలు రాయండి.

గిరుక = ... ఆపద = ...

ఈ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రవి విద్యుత్తు ఆఫీసుకి ఎందుకు వెళ్ళాడు?

   జ. ....

2. "నేను మనిషిని పంపుతానులే" అని ఎవరు అన్నారు?

   జ. ....

ఉ) గీతల్లో అందంగా రాయండి.

ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలి.

ఉపాధ్యాయుని సంతకం ____________

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది పేరాను చదవండి. సంయుక్తాక్షర పదాల కింద గీత గీయండి.

కొంతసేపటికి "రవీ! నీ కోసం ఎవరో వచ్చారు చూడు" అంటూ అమ్మ పిలిచింది. రవి బయటకు వచ్చాడు. ఎదురుగా విద్యుత్ ఆఫీసులో పనిచేసే వ్యక్తి. అతనితో బాటు నిచ్చెనతో మరో మనిషి. రవి కళ్ళు ఆనందంతో మెరిసాయి. వచ్చేసారా! రండి సర్! ఆ వ్యక్తి నవ్వుతూ విద్యుత్ ఆపు చేసాములే. పిచ్చుకను రక్షిద్దాం. నువ్వు కూడా రా! అన్నాడు.

అందరూ కలిసి బయటకు వెళ్ళారు. ఆ వ్యక్తి నిచ్చెన వేసుకుని పైకి ఎక్కి జాగ్రత్తగా పక్షి కాలును తీసి పిచ్చుకని విడిపించాడు. కిందికి దిగివచ్చి ఆ పక్షిని రవి చేతిలో పెడుతూ ... "ఇదిగో మీ పిచ్చుక బతికే ఉంది. సంతోషమే కదా!" అన్నాడు. రవి ఆత్రంగా ఆ పిచ్చుకని చేతిలోకి తీసుకున్నాడు. మెల్లగా దాన్ని నేలమీద వదిలిపెట్టాడు. పిచ్చుక ఎగరడానికి ప్రయత్నించింది. కానీ కొద్దిగా పైకి ఎగిరి కింద పడిపోయింది. కుంటుతూ నడిచింది. కొద్ది సేపటికి అది మళ్ళీ ఎగరడానికి ప్రయత్నించింది.

ఈసారి ఎగరడంలో సఫలీకృతం అయ్యింది. కీచ్ కీచ్ మంటూ గాల్లోకి ఎగిరింది. రవి ఆనందానికి అవధులు లేవు. అమ్మా! పిచ్చుక ఎగిరిపోయింది అంటూ గట్టిగా చప్పట్లుకొట్టాడు.

SCERT ANDHRA PRADESH

ఆ) కింది సంయుక్తాక్షరాలతో పదాలు రాయండి.

క్షి	గ్ర	క్తి	స్త్రా	వ్య
రక్షించు	సమగ్రం	వ్యక్తి	వస్త్రం	వ్యవసాయం

ఇ) నిఘంటువు ఆధారంగా అర్థాలు రాయండి.

సఫలీకృతం = ... కరతాళధ్వనులు = ...

ఈ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. రవి కళ్ళు ఎందుకు ఆనందంగా మెరిసాయి?

   జ. ....

2. చివరికి పిచ్చుక ఏమైంది?

   జ. ....

ఉ) గీతల్లో అందంగా రాయండి.

కృషి, పట్టుదలతో మనం దేనినైనా సాధించవచ్చు.

ఉపాధ్యాయుని సంతకం ____________

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

కొందరు బాలబాలికలు అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శిస్తుంటారు. ఆపదలో ఉన్న వారిని తమ ధైర్య సాహసాలతో రక్షించిన బాలబాలికలు మన దేశంలో ఎందరో ఉన్నారు. ఇలాంటి వారిని గుర్తించి భారత ప్రభుత్వం మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ వారు జాతీయ సాహస బాలల పురస్కారాలు అందిస్తారు.

1. ధైర్యసాహసాలు ప్రదర్శించిన బాలబాలికలకు ఏ పురస్కారం అందిస్తారు?

   జ. ....

2. ఆపదలో ఉన్న వారికి మనమేం చేయాలి?

   జ. ....

3. 'ధైర్యసాహసాలు' పదం ఉపయోగించి సొంత వాక్యంలో రాయండి.

   జ. ....

SCERT ANDHRA PRADESH

ఆ) కింది పేరాను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

సాధారణంగా పదమూడేళ్ళ లోపు బాలలు ఏదైనా రంగంలో వయసుకు మించిన ప్రతిభ కనబరిస్తే వాళ్ళను బాలమేధావులు అంటారు. సంగీతం, చిత్రలేఖనం, నాట్యం, విద్య మొదలైన రంగాల్లో బాలమేధావులైన వారు ప్రపంచంలో చాలామంది ఉన్నారు. ప్రఖ్యాత చిత్రకారుడు పికాసో, గణితంలో శ్రీనివాస రామానుజం, సంగీతంలో మంగళంపల్లి బాలమురళీకృష్ణ మొదలైనవారు బాలమేధావులుగా పేరు తెచ్చుకున్నారు.

1. పై పేరా ఎవరి గురించి చెపుతుంది?

   జ. ....

2. పేరాలో పేర్కొన్న ప్రముఖ చిత్రకారుడు ఎవరు?

   జ. ....

ఉపాధ్యాయుని సంతకం

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) ఇచ్చిన పదాలను ఖాళీలలో రాయండి.

మెరిసాయి – పక్షి – విద్యుత్ సరఫరా – పోస్టాఫీసు – ప్రయత్నించింది – ఆశ్చర్యం

ఉదా : రవి కళ్ళు ఆనందంతో మెరిసాయి.

1. మేము .... వీధిలో ఉంటాం.
2. పిచ్చుక ఎగరడానికి ....
3. అమ్మ .... గా చూసింది.
4. .... తీగలో ఇరుక్కుపోయింది.
5. .... ఆపివేసి తీగలనుండి పక్షిని రక్షించారు.

ఆ) పాఠం ఆధారంగా వాక్యాలను వరుస క్రమంలో రాయండి.

1. ఒక పక్షి తీగలో ఇరుక్కుపోవడం రవి గమనించాడు.
2. విద్యుత్ పనివాళ్ళు జాగ్రత్తగా పక్షిని విడిపించారు.
3. ఒకరోజు ఉదయం రవి పక్షుల గుంపును చూసాడు.
4. విద్యుత్ ఆఫీసులో పక్షి గురించి చెప్పాడు.
5. రవి ఆనందానికి అవధులు లేవు.

1. ....
2. ....
3. ....
4. ....
5. ....

ఉపాధ్యాయుని సంతకం ________________

SCERT ANDHRA PRADESH

సాధనపత్రం	7

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

పదజాలం

అ) కింది గుణింతాక్షరాలను చదవండి. ఇచ్చిన అక్షరాలకు గుణింతాలు రాయండి.

	ా	ి	ీ	ు	ూ	ె	ే	ై	ొ	ో	ౌ
క	కా	కి	కీ	కు	కూ	కె	కే	కై	కొ	కో	కౌ
గ											
చ											
జ											
ట											
డ											
త											
ద											
న											
ప											
బ											
మ											

SCERT ANDHRA PRADESH

ఆ) పై గుణింత పట్టికలోని అక్షరాల ఆధారంగా పదాలను రాయండి.

కాకి

ఉపాధ్యాయుని సంతకం

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) పాఠంలోని గుణింతాక్షర పదాలు రాయండి.

ా	ి	ీ	ు	ూ

ఆ) కింది పదాలను చదవండి. పదాలలోని మొదటి అక్షరంతో ప్రారంభమయ్యే మరికొన్ని పదాలు రాయండి.

1. కోమలి : కోరిక ....
2. మేఘం : మేడ ....
3. చెదలు : చెకుముకి ....
4. తివాచి : తినడం ....
5. వాహనం : వాచకం ....

ఇ) కింది పదాలలోని అక్షరాలను సరిచేసి పదాలను అర్థవంతంగా రాయండి.

ఉదా : రతతిగ : తరగతి

1. జుమహారా : ....
2. వియడవాజ : ....
3. రాయమసీల : ....
4. దివాఅంర : ....
5. శంభాతరదే : ....

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయుని సంతకం

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

అ) కింది అక్షరాలకు ఒత్తులను జతచేసి రాయండి.

క	్క	క్క
గ	్గ	గ్గ
చ	్చ	
జ		
ట		
డ		

త		
ద		
న		
ప		
బ		
మ		

య		
ర		
ల		
వ		
శ		
స		

SCERT ANDHRA PRADESH

ఆ) కింది ద్విత్వాక్షర పదాలు చదవండి. ఇలాంటివి మరికొన్ని రాయండి.

ముచ్చట	సజ్జనులు	తగ్గడం	ఇక్కడ	గుగ్గిలం
గుర్రం	తిట్టడం	గొడ్డలి	అత్తరు	అడ్డా
చల్లగా	పెద్దలు	విన్నపం	అప్పడం	ఉప్పు
బువ్వ	ఉబ్బసం	నమ్మకం	తియ్యగా	చెట్టు
....	....	....	....	....
....	....	....	....	....
....	....	....	....	....

ఇ) కింది సంయుక్తాక్షర పదాలను చదవండి. ఇలాంటివి మరికొన్ని రాయండి.

పర్వతం	రాత్రి	పొట్లకాయ	వస్తువు	కల్యాణం
....	....	....	....	....
....	....	....	....	....

ఉపాధ్యాయుని సంతకం ______________

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

స్వీయరచన

అ) రవి దినచర్య ఎలా మొదలవుతుంది?

జ. ....

....

....

ఆ) పిచ్చుకను రక్షించడానికి రవి ఏం చేశాడు?

జ. ....

....

....

....

ఇ) విద్యుత్తు పనివాళ్ళు పిచ్చుకను ఎలా రక్షించారు?

జ. ....

....

....

....

ఈ) రవి పిచ్చుకకు సాయం చేశాడుకదా! మీరు ఏ పక్షికైనా, జంతువుకైనా లేదా ఎవరికైనా సాయం చేశారా? ఎలా?

జ. ....

....

....

ఉపాధ్యాయుని సంతకం

SCERT ANDHRA PRADESH

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది

సృజనాత్మకత

అ) కింది ఆహ్వానపత్రికను చదవండి.

పద్యాల పోటీకి ఆహ్వానం

మా పాఠశాలలో ది. 30-07-2020న పద్యాల పోటీ నిర్వహించబడుతుంది. పాఠశాల అన్ని తరగతుల పిల్లలూ ఈ పద్యాల పోటీలో పాల్గొనవచ్చు. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు హాజరవుతారు. ఈ పోటీకి అందరూ ఆహ్వానితులే.

ఇట్లు
విద్యా సాంస్కృతిక కమిటీ
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చిట్వేలు, కడప జిల్లా.

ఆ) ఆహ్వానపత్రికను చదివారు కదా! మీరు కూడా మీ పాఠశాలలో జరిగే వార్షిక దినోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికను తయారు చేయండి.

పాఠశాల వార్షిక దినోత్సవ ఆహ్వానపత్రిక

....

....

....

....

....

....

....

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయుని సంతకం

2. సాయం (సంసిద్ధతా పాఠం)

తేది ______

భాషాంశాలు

అ) కింది వాక్యాలు చదవండి.

మా ఊరు కృష్ణాపురం.

నేను రేపు బడికి వెళతాను.

పై వాక్యాల చివర చుక్క (.) ఉంది.

ఇలాంటి చుక్కను **"వాక్యాంత బిందువు"** అంటారు. ఈ వాక్యాంత బిందువునే **"ఫుల్‌స్టాప్"** అంటారు. వాక్యాంత బిందువుంటే ఆ వాక్యం అక్కడికి పూర్తి అర్థం ఇస్తుందన్నమాట.

ఆ) కింది పేరాను చదవండి. చుక్క (.) గుర్తును సరైన చోట ఉంచండి.

సరళ ఐదో తరగతి చదువుతున్నది ఒక రోజు బడికి వెళుతూ ఉంది ఒక ముసలాయన రోడ్డు దాటలేక ఇబ్బంది పడుతున్నాడు సరళ ఆయన చేయి పట్టుకుని జీబ్రా క్రాస్ గీతల మీదుగా రోడ్డు దాటించింది

SCERT ANDHRA PRADESH

నేను నేర్చుకున్నవి

1. ఈ పాఠంలో నేను నేర్చుకున్న విషయం ....
2. నేను బాగా చేసిన అభ్యాసం ....
3. నేను నేర్చుకున్న వ్యాకరణాంశాలు ....
4. ఈ మాసం పద్యం బాగా పాడగలను — అవును / కాదు
5. ఈ మాసం కథ చెప్పగలను — అవును / కాదు

ఉపాధ్యాయుని సంతకం ______

స్పందన పత్రం - 1 (1, 2 పాఠాలు)

తేది

1. కింది గీతం చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఏ పూర్వ పుణ్యమో ఏ యోగ బలమో
జనియించినాడవీ స్వర్గ ఖండమున
ఏ మంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోచె ఈ తల్లి కనక గర్భమున

అ) గేయంలోని మూడక్షరాల పదాలను రాయండి.

....

....

ఆ) కింది అక్షరాలను గేయంలో గుర్తించండి. వాటితో మొదలయ్యే పదాలను రాయండి.

త	న	క
....	....	....
....	....	....

SCERT ANDHRA PRADESH

2. పేరాను చదవండి ప్రశ్నలు తయారు చేయండి.

ఆపదలో ఉన్న వారిని తమ ధైర్యసాహసాలతో రక్షించిన బాలబాలికలు మన దేశంలో ఎందరో ఉన్నారు. ఇలాంటి వారిని గుర్తించి భారత ప్రభుత్వం మరియు ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్ జాతీయ బాలల పురస్కారాలు అందిస్తారు.

1. ....
2. ....
3. ....
4. ....

ఉపాధ్యాయుని సంతకం ______________

3. అ) కింది పదాలను చదవండి. పదాలలోని మొదటి అక్షరంతో మొదలయ్యే పదాలు రాయండి.

గీతం : ....

కూన : ....

పెసర : ....

ఆపద : ....

జాతీయ : ....

ఆ) కింది పదాలకు సరైన చోట ఒత్తు చేర్చి రాయండి.

నమకం : ....

మజిగ : ....

సేహం : ....

విదుత్ : ....

పుణం : ....

SCERT ANDHRA PRADESH

4) కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

అ) మనం ఎటువంటి దేశంలో జన్మించామని కవి చెప్పాడు?

జ : ....

....

ఆ) పిచ్చుకను రక్షించడానికి రవి ఏమి చేశాడు ?

జ : ....

....

....

....

ఉపాధ్యాయుని సంతకం

3. కొండవాగు

చదవడం - వ్యక్తపరచడం

అ) కింది పేరా ధారాళంగా చదవండి. వ్యక్తుల పేర్ల కింద గీత గీయండి.

ప్రియమైన వెంకట్,

నేను క్షేమంగా ఉన్నాను. నువ్వు, మన స్నేహితులు రహీం, డేవిడ్ ఎలా ఉన్నారు? నేను మొన్న దసరా సెలవులకు రామం వాళ్ళ ఊరు వెళ్ళాను. వాళ్ళ ఊరు నాకు భలే నచ్చింది. ఆ ఊరి విశేషాలు నీతో చెప్పకుండా ఉండలేను. నేను, రామం, సూర్య ఆ రోజు మధ్యాహ్నం ఊరి పరిసరాలు చూడడానికి వెళ్ళాం. ఆ ఊరి చుట్టూ రకరకాల కొండలు, వాగులు, పచ్చనిచెట్లు ఉన్నాయి. ఆ ఊరికి ఆనుకుని ఒక ఊటవాగు పారుతోంది. ఆ ఊరివాళ్ళు దానిని కామధేనువుగా భావిస్తారు. దాని వెంబడి కొంతదూరం ఇసుక మేటవేసి లంకగా ఏర్పడింది. చుట్టూరా బిలబిలమంటూ నీళ్ళు పారుతుంటే అక్కడ కాసేపు ఆనందంగా కూర్చున్నాము. అక్కడ కూర్చున్నంతసేపూ ఆ వాగు ఎక్కడ పుట్టింది? అక్కడికి ఎలా వెళ్ళడం? అని ఆలోచనలు కలిగాయి. వెంటనే, "ఆ ప్రదేశానికి వెళ్దామా?" అని రామంని అడిగాను. "చాలా దూరం వెళ్లా"లని అన్నాడు. అయినా ఫరవాలేదు వెళ్దాం అని అందరం కలిసి బయలుదేరాం.

SCERT ANDHRA PRADESH

ఆ) పేరాలో ' ? ' గుర్తుతో ఉన్న వాక్యాలను రాయండి.

....

....



ఇ) నిఘంటువు ఆధారంగా పదాలకు అర్థాలు రాయండి.

కామధేనువు = ... మేట = ...

ఈ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

1) లేఖ ఎవరికి రాసారు?

....

2) కొండవాగు ఎలా పారుతుంది?

....

ఉ) గీతల్లో అందంగా రాయండి.

కొండవాగు అంటే మాకెంతో ఇష్టం.

ఉపాధ్యాయుని సంతకం ____________

3. కొండవాగు

అ) కింది పేరా ధారాళంగా చదవండి. "బుసబుస" వంటి అనుకరణ పదాల కింద గీత గీయండి.

అదంతా వట్టి కొండలదారి. అలాంటిచోట నడిచే అలవాటు నాకు లేదు. అలా ఒక అరగంట నడిచాం. అక్కడ కొండమీద నుండి జాలువారుతున్న బోలెడన్ని నీటిపాయలున్నాయి. అలా ముందుకు వెళ్ళాం. అక్కడ ఆ గుట్టల్లో ఉన్నది ఒక నీటిబుగ్గ. అక్కడినుండి నీళ్ళు బయలుదేరి ఇలా పాయలుగా వస్తున్నాయి. అవి కొన్ని పారుతున్నాయి. కొన్ని నృత్యం చేస్తున్నాయి. కొన్ని పాముసడకలు నడుస్తున్నాయి. కొన్ని బుసబుస పొంగుతున్నాయి. ఇవన్నీ వచ్చి ఏకమయి వాగుగా మారి ముందుకుపోతున్నాయి. అక్కడి ఒక బండమీద కూర్చున్నాం. సింహాసనంలాంటి ఆ బండమీద కూర్చుని చూస్తుంటే సూర్యకాంతిపడి ఆ పాయలన్నీ తళతళా మెరుస్తూ కనిపించాయి. బిలబిలమంటూ అవి పారుతుంటే నాకు భలే ముచ్చటేసింది. ఆ ఉత్సాహంతో ఆ విశాలమైన బండమీద పడి గెంతుతూ "మేమే రాజులం" అంటూ గోలచేశాం. అప్పటికే మేము వచ్చి చాలాసేపయింది. సందెవేళ కావొస్తోంది. అయితే ఏం? కొండమీద వెలుగు బాగానే ఉంది. వేసవి ప్రొద్దుకదా ఇంకా గంటసేపు కూర్చోవచ్చు అనుకున్నాం. నామటుకు నాకు అక్కడినుండి కదలాలని అనిపించలేదు. అలా చుట్టూ చూస్తూనే కూర్చున్నాను.

ఆ) నిఘంటువు ఆధారంగా పదాలకు అర్థాలు రాయండి.

సందెవేళ = ... జాలువారు = ... ప్రొద్దు = ...

ఇ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1) బండ మీద కూర్చుని చూస్తుంటే కొండవాగు ఎలా కనిపించింది?

....

2) కూర్చోవడానికి ఉపయోగించే వస్తువుల పేర్లు రాయండి.

ఉదా : కుర్చీ .... , ... , ...

ఈ) గీతల్లో అందంగా రాయండి.

కొండవాగు పాయలు పాముసడకలు నడుస్తున్నాయి

SCERT ANDHRA PRADESH

ఉపాధ్యాయుని సంతకం

3. కొండవాగు

తేది

అ) కింది పేరా ధారాళంగా చదవండి. అచ్చు అక్షరాలతో మొదలయ్యే పదాలకు '○' చుట్టండి.

అక్కడినుంచి చూస్తుంటే ఆ ప్రదేశ మంతా వివిధ రంగులతో తయారు చేసిన దేశపటంలా కనిపిస్తోంది. కాలిదార్లూ, వాగులూ, రోడ్లూ అంతకంతకూ వెడల్పయిన గీతల్లా కనిపిస్తున్నాయి. దూరాన ఉన్న ఇళ్ళన్నీ కొండపల్లి బొమ్మల్లా ఉన్నాయి. ఆ ఎత్తుమీద నుంచి చూస్తే ఎటుచూసినా ప్రకృతి సౌందర్యమే కనిపిస్తోంది. ఈ నేల ఇంత అందంగా ఉంది అనుకుంటే ఆకాశం మరింత అందంగా ఉంటుంది. ఆకాశం ఆ ఎత్తునుండీ చూస్తే అత్యద్భుతంగా కనిపించింది. ఒకమూల ఏ మార్పు లేకుండా వట్టి నీలంగా ఉంది. ఇంకోమూల పింజెమబ్బులు ఒకదానిమీద ఒకటి పడి దొర్లుతూ రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తూర్పుకు తిరిగితే నల్లని మేఘాలు ఒత్తుగా కదులుతున్నాయి. అవి కాసేపు ఏనుగులు బారులు తీసి వరుసగా నడుస్తున్నట్లూ, కొన్ని కదం తొక్కుతున్నట్లు అనిపించాయి. ఇటు పశ్చిమానికి తిరిగితే భూమి, ఆకాశాలు కలిసేచోట, ఆకాశం ఎర్రని మంటతో పొగలు క్రక్కుతున్నట్లు ఉంది.

ఆ) నిఘంటువు ఆధారంగా పదాలకు అర్థాలు రాయండి.

సౌందర్యం = ... విన్యాసాలు = ...

SCERT ANDHRA PRADESH

ఇ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. దూరం నుండి చూస్తే ఇళ్ళు ఎలా కనిపించాయి?

   ....

2. భూమి, ఆకాశాలు కలిసేచోట, ఆకాశం ఎలా ఉంది?

   ....

3. ఆకాశంలో మబ్బులు ఎలా ఉన్నాయి?

   ....

4. దిక్కుల పేర్లు రాయండి.

   ఉదా : తూర్పు .... , ... , ...

ఈ) గీతల్లో అందంగా రాయండి.

ప్రకృతి ఎప్పుడూ అందంగా ఉంటుంది.

ఉపాధ్యాయుని సంతకం

3. కొండవాగు

అ) కింది పేరా ధారాళంగా చదవండి. 'ం' సున్నా ఉన్న పదాల కింద గీత గీయండి.

అలా చూస్తూ ఉండగానే చీకటిపడడం ప్రారంభించింది. మా రామం ఈలపాట పాడుతుంటే సూర్య దానికి తాళం వేస్తున్నాడు. ఇక బయలుదేరుదామని ముగ్గురమూ ఆ బండ దిగి 'ఇదెంత బాగుందిరా' 'అదెంత బాగుందిరా' అనుకుంటూ ఉత్సాహంగా ఇంటిదారి పట్టాం. చూడాలనుకోవాలే గానీ ప్రకృతిలో ప్రతి దృశ్యం అందమైనదే. వినాలనుకోవాలేగానీ ప్రకృతిలో ప్రతి శబ్దం అద్భుతమైనదే. మన మిత్రులకు ఈ లేఖ చూపించు. మీరు కూడా ఎప్పుడో ఒకసారి ఈ ఊరు తప్పక చూడండి. నీ అనుభవాలన్నీ నాతో పంచుకుంటావు కదూ!

నీ

ప్రియమైన స్నేహితుడు

జావేద్

SCERT ANDHRA PRADESH

ఆ) నిఘంటువు ఆధారంగా పదాలకు అర్థాలు రాయండి.

ప్రారంభం = ...   అద్భుతం = ...

ఇ) పై పేరా ఆధారంగా కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1) పై లేఖను ఎవరు రాసారు?

....

2) ముగ్గురూ ఏమనుకుంటూ ఇంటి దారి పట్టారు?

....

3) నీకు "చాలా బాగుంది" అని అనిపించిన రెండు వస్తువులు లేదా ప్రాంతాల పేర్లు రాయండి.

....

ఈ) గీతల్లో అందంగా రాయండి.

ప్రకృతిలో ప్రతి శబ్దం అద్భుతమైనదే.

ఉపాధ్యాయుని సంతకం

3. కొండవాగు

తేది

అ) **కింది పేరా చదవండి. ఐదక్షరాల పదాల కింద గీత గీయండి.**

ఈ నేల ఇంత అందంగా ఉంది అనుకుంటే ఆకాశం మరింత అందంగా ఉంటుంది. ఆకాశం ఆ ఎత్తు నుండీ చూస్తే అత్యద్భుతంగా కనిపించింది. ఒకమూల ఏ మార్పు లేకుండా వట్టి నీలంగా ఉంది. ఇంకోమూల పింజెమబ్బులు ఒకదానిమీద ఒకటి పడి దొర్లుతూ రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తూర్పుకు తిరిగితే నల్లని మేఘాలు ఒత్తుగా కదులుతున్నాయి. అవి కాసేపు ఏనుగులు బారులు తీసి వరుసగా నడుస్తున్నట్టూ, కొన్ని కదం తొక్కుతున్నట్టు అనిపించాయి. ఇటు పశ్చిమానికి తిరిగితే భూమి, ఆకాశాలు కలిసేచోట, ఆకాశం ఎర్రని మంటలో పొగలు క్రక్కుతున్నట్టు ఉంది.

ఆ) **కింది పదాలకు సంబంధించిన వాక్యాలను రాయండి.**

1. ఆకాశం : ....

....

2. మేఘాలు : ....

....

SCERT ANDHRA PRADESH

ఇ) **గేయం చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

ఇదే ఇదే ఈ కొండ – ఏనుగు మల్లమ్మ కొండ
మల్లమ్మ తపమాచరించిన కొండ – హార్స్లీ సేద తీరిన కొండ
అందాలొలికే ఈ కొండ – వేసవి విడిదికి ఈ కొండ
ఇదే ఇదే ఈ కొండ – ఏనుగు మల్లమ్మ కొండ.

1. ఈ గేయం ఏ కొండ గురించి చెబుతుంది?

....

2. మీరు చూసిన కొండల పేర్లు రాయండి.

....

3. మీకు తెలిసిన కొండ గురించి రెండు వాక్యాలు రాయండి.

....

....

ఉపాధ్యాయుని సంతకం ______________

సాధనపత్రం 6

3. కొండవాగు

తేది

అ) కింది కథను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.



విజయ్, కార్తీక్ మంచి స్నేహితులు. రోజూ బడికి వేళకు వెళ్ళేవారు. వీళ్ళు వస్తే బడిలో పిల్లలందరూ వీరి చుట్టూ చేరేవారు. వీళ్ళు ఏ తినుబండారాలు తెచ్చుకున్నా స్నేహితులందరినీ పిలిచి, పంచుకుని తినేవాళ్ళు.

ఒకరోజు పిల్లలంతా విజయ్, కార్తీక్ ల దగ్గరకు పోయి, "అందరితో కలిసి పంచుకుని తినే మంచి అలవాటు మీకెలా వచ్చింది?" అని అడిగారు. మధ్యాహ్నం అందరం కలిసి భోజనం చేసేటప్పుడు చెబుతామని కార్తీక్ చెప్పాడు.

మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో పిల్లలంతా కలిసి ఒకచోట కూర్చున్నారు. విజయ్, కార్తీక్ అక్కడకు చేరిన రెండు కాకులను చూపించారు. ఆ కాకులు కావ్ ... కావ్ ... మంటూ అన్ని కాకులను పిలిచాయి. పిల్లలు వదిలిన అన్నం మెతుకులు కలిసి తినసాగాయి. అందరితో కలిసి పంచుకుని తినడం మేం కాకుల నుండే నేర్చుకున్నామని చెప్పారు. నేర్చుకోవాలే గానీ, ప్రకృతి మనకు చాలా నేర్పుతుంది.

1. విజయ్, కార్తీక్ లకు ఉన్న మంచి అలవాటు ఏమిటి?

   ....

2. పిల్లలంతా విజయ్, కార్తీక్ లను అడిగిన ప్రశ్న ఏమిటి?

   ....

3. ఆహారం దొరికినప్పుడు కాకులు ఏం చేస్తాయి?

   ....

4. నేర్చుకోవాలే గానీ .... మనకు చాలా నేర్పుతుంది.

5. ఈ కథకు పేరు పెట్టండి? ....

SCERT ANDHRA PRADESH

ఆ) కింది పదాలను పేరాలో సరైన చోట రాయండి.

పక్షులు - వలలు - సూర్యుడు - చేపల వేటకు

సముద్రపు అలలు తీరాన్ని తాకుతున్నాయి. చల్లని గాలి అలల వెంబడి పరుగెడుతూ సముద్రాన్ని దాటుకుంటూ ముందుకు పోతుంది. పండిన నారింజ రంగులో ఉన్న .... సముద్రం మధ్య నుండి బయటకు వస్తున్నట్లు కనిపిస్తున్నాడు. రోజూలాగే ఆహారం కోసం వెతుకులాడే .... సముద్రం పై నుండి ఎగురుతూ పోతున్నాయి. పడవల లంగర్లు తీసి, ... పోయే జాలర్లు .... భుజాన వేసుకుని, పడవలపై బయలుదేరారు.

ఉపాధ్యాయుని సంతకం ______________

సాధనపత్రం 7

3. కొండవాగు

తేది



పదజాలం

అ) కింది గళ్ళలో అడవికి సంబంధించిన పదాలు రాయండి.

కుం	ప	క్షు	లు	గ
కు	న	చె	అ	జం
ళ్ళు	నె	ట్లు	త	తు
తే	నె	న	పూ	వు
వి	స్త	రా	కు	లు

ఉదా : చెట్లు

....

....

....

....

ఆ) కింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. ఆ అర్థంతో వాక్యాన్ని తిరిగి రాయండి.

ఉదా॥ ఆకాశంలో మేఘాలు <u>గబగబా</u> కదులుతున్నాయి.

గబగబా = వేగంగా ...... ఆకాశంలో మేఘాలు <u>వేగంగా</u> కదులుతున్నాయి.

1) విరగబూసిన మల్లెపూలు <u>చూడచక్కగా</u> ఉన్నాయి.

చూడచక్కగా = ...

2) పుట్టలలో <u>సర్పాలు</u> నివసిస్తాయి.

సర్పాలు = ...

3) <u>పర్వతాల</u> నుండి జలపాతాలు కిందికి పారుతున్నాయి.

పర్వతాలు = ...

4) సూర్యకాంతికి తామరాకుపై నీటిబిందువులు <u>ధగధగా</u> మెరుస్తున్నాయి.

ధగ ధగ = ...

ఉపాధ్యాయుని సంతకం ____________

SCERT ANDHRA PRADESH

3. కొండవాగు

తేది

అ) **కష్టసుఖాలు - కష్టము, సుఖము అనే రెండు పదాలు కలిసి "కష్టసుఖాలు" అని ఒకే పదంగా రాశాం. ఈ పదాన్ని జంటపదం అంటారు. ఇటువంటి కొన్ని జంటపదాలు రాయండి.**

ఉదా : కష్టసుఖాలు ....

.... , ... , ...

.... , ... , ...

ఆ) **కింది పదాలు చదవండి. ఏవైనా రెండు పదాలు ఉపయోగించి వాక్యాలు రాయండి.**

మేఘాలు	చందమామ	పూలు	ఇంద్రధనుస్సు
సముద్రం	అడవి	మంచు	చెట్లు
పక్షులు	వర్షాలు	జంతువులు	కొండలు

ఉదా : అడవిలో ఎత్తైన చెట్లు ఉన్నాయి.

1. ....
2. ....
3. ....
4. ....
5. ....
6. ....

SCERT ANDHRA PRADESH

ఇ) **పాఠం ఆధారంగా కింది పదానికి సంబంధించిన వర్ణన పదాలు రాయండి.**





ఉపాధ్యాయుని సంతకం ____________

3. కొండవాగు

తేది

అ) "ఇంద్రధనుస్సు" ను "హరివిల్లు" అని కూడా అంటారు. వర్షం వచ్చే సమయంలో "ఇంద్రధనుస్సు" ఆకాశంలో కనిపిస్తుంది. ఈ ఇంద్రధనుస్సులో కనిపించే రంగుల పేర్లు రాయండి.

ఇంద్రధనుస్సు :

....

....

ఆ) కింది ఆధారాలతో పట్టిక పూరించండి.

అడ్డం	నిలువు
1. కొండకు మరొక పేరు (3)	1. గాలిలో ఎగిరేది (2)
2. చేపలు పట్టుకుని తినే తెల్లని పక్షి (2)	2. తక్కువమందిని ఇలా అంటారు (3)
